# పత్రికా ప్రకటన

**మరణించిన రాచకొండ పోలీసు కుటుంబాలకు భద్రత నుండి ఆర్థిక సహాయం అందజేసిన రాచకొండ సీపీ సుధీర్ బాబు ఐపిఎస్**

ఈరోజు రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ హరీష్ బాబు మరియు ప్రమాదవశాత్తూ చనిపోయిన అంబర్ పేట ఆర్మ్డ్ హెడ్ క్వార్టర్ కానిస్టేబుల్ బాలకృష్ణ కుటుంబ సభ్యులకు కమిషనర్ గారు ఎల్.బి నగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయం నందు భద్రత చెక్కులు అందజేయడం జరిగింది. కానిస్టేబుల్ హరీష్ బాబు భార్య ప్రియాంకకు 3 లక్షల తొంబై తొమ్మిది వేల నూట అరవై, ఇద్దరు మైనర్ పిల్లలకు చెరి రెండు లక్షలు, బాలకృష్ణ తండ్రి సత్తయ్యకు మూడు లక్షల తొంబై తొమ్మిది వేల నూట అరవై మరియు తల్లి జయమ్మకు మూడు లక్షల తొంబై తొమ్మిది వేల నూట అరవై రూపాయల చెక్ లను భద్రత నుండి ఇవ్వడం జరిగింది. సిపి గారు వారి యోగ క్షేమములు తెలుసుకొని వారికి రావాల్సిన పెన్షన్ తొందరగా వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మినిస్టీరియల్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమములో రాచకొండ అడిషనల్ డీసీపీ అడ్మిన్ శివకుమార్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సిహెచ్. భద్రా రెడ్డి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు,




G SUDHEER BABU
TELANGANA
POLICE


G SUDHEER BABU
TELANGANA
POLICE


G SUDHEER BABU
TELANGANA
POLICE


G SUDHEER BABU
TELANGANA
POLICE